

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 11-03-2023 సంపుటి : 04 సంచిక : 172 పేజీలు : 4 వెల : రూ 3-00

# ఆలయ విధ్వంసాలపై మోదీకి ఆస్ట్రేలియా ప్రధాని హామీ!

ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోని అల్బనీస్, ప్రధాని నరేంద్ర మోదీ సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆస్ట్రేలియాలోని దేవాలయాల ధ్వంసం గురించి ప్రస్తావించారు.ఆ విషయంలో భారతీయ కమ్యునిటీలకు భద్రత కల్పిస్తామని ప్రధాని అల్బనీస్ తనకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు మోదీ మాట్లాడుతూ..ఆస్ట్రేలియాలో దేవాలయాలపై దాడులకు సంబంధించిన నివేదికలు చూశాను.దీని గురించి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్‌కు తెలియజేశాను. ఆయన ఆస్ట్రేలియాలోని భారతీయ కమ్యూనిటీల భద్రత, శ్రేయస్సుకి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కాగా, ఆస్ట్రేలియాలో హిందూ దేవాలయాలపై జరిగిన విధ్వంసాన్ని భారత్ పదేపదే ఖండించింది. ఈ నేపథ్యంలోనే భారత్ ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ సమస్యను లేవనెత్తింది. గత వారం, బ్రిస్బేన్‌లోని ప్రముఖ హిందూ దేవాలయం శ్రీ లక్ష్మి నారాయణ్ ఆలయంపై ఖలిస్థాన్ అనుకూల మద్దతుదారులు దాడి చేశారు. ఆస్ట్రేలియాలో గత రెండు నెలల్లో హిందూ దేవాలయాలపై జరిగిన విధ్వంసాల్లో ఇది నాలుగో ఘటన.



# ఇక జగన్‌కు విశాఖ ఉక్కు సెగ




విశాఖపట్టణం,మార్చి10 : విశాఖకు రాజధానిని మారుస్తానని, త్వరలోనే తన నివాసం కూడా విశాఖే అని చెబుతున్న సిఎం జగన్ ఇక విశ్వాక ఉక్కు ఆందోళనలను ప్రత్యక్షంగా ఎదుర్కోక తప్పదు. ఆరునూరైనా విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మేస్తామన్న కేంద్రం ప్రకటనతో ఇప్పటికే విశాఖ ప్రజలు,కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు భగ్గుమంటున్నాయి. మా ప్రాణాలైనా అర్పిస్తాం.. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ కానివ్వ బోం.. అంటూ కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం కుండ బద్దలు కొట్టేసింది. ఏ మాత్రం అనుమానా ల్లేకుండా

## రాజధానిని తరలిస్తే మరింత ఉధృతంగా పోరాటం
## ఇక నిరంతరంగా పోరాటాలకు అవకాశం




ప్లాంట్ ప్రైవేటీకరణ తథ్యమని ప్రకటించింది. ప్లాంట్ కేంద్రానిదని.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రమేయం లేదంటూ అనవసర జోక్యం ఆపాలన్నట్టుగా చెప్పకనే చెప్పింది. ఈ క్రమంలో జగన్ బస ఇక విశాఖకు మారితే ఉక్కు ఫ్యాక్టరీపై వైఖరి ఎలా ఉంటుందో చెప్పాల్సి ఉంటుంది. నిరంతర ఆందోళనలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అమరావతిని అణచివేసి నట్లు విశాఖ ఆందోళనలను అణివేయాలనుకుంటే మొదటికే ముప్పు రాగలదు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖసాగర తీరం నిత్యం హోరెత్తుతోంది. వైజాగ్ స్టీల్ పరిరక్షణ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. ప్రధాని మోడీ డౌన్ డౌన్ అంటూ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతున్నారు. వైజాగ్ స్టీల్ పరిరక్షణ నినాదాలరతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. ప్రధాని మోడీ డౌన్ డౌన్ అంటూ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలను కొనసాగిస్తున్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిరంతరంగగా సాగుతున్నాయి. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉక్కు కార్మికులు, నిర్వాసితులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. కేంద్రం తీరుకు నిరసనగా నిరంతర ఆందోళనలకు ఉక్కు పోరాట కమిటీ పిలుపునిచ్చింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు పోరాడుతున్నా వెనక్కి తగ్గకపోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శమన్నారు. రాష్ట్ర ప్రజలంతా కలిసి బిజెపిని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, బంద్‌లు జరుగుతుంటే కేంద్రానికి అర్థం కావడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. మొత్తంగా కార్మిక సంఘాల నిరసన లతో స్టీల్ సిటీ భగ్గుమంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గూడుపుఠాని బయట పడడంతో మోదీ, జగన్ తీరును ఎండగడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అక్కడ మద్దతు ఇస్తూనే మరోవైపు నిరసనలకు సంబంధించి పిలుపు కూడా ఇస్తోంది. ఉపసంహ రించుకోవడం వల్ల పెద్దఎత్తున పెట్టుబడులు ప్రవేశిస్తాయని, విస్తరణకు, సామర్థ్యం పెంపునకు, అధునాతన టెక్నాలజీ ప్రవేశపెట్టడం, మెరుగైన యాజమాన్య పద్ధతులను అవలంబించ వచ్చని చేస్తున్న ప్రకట నలు కార్మికులను ఊరడించడం లేదు. దీనివల్ల ఉత్పాదకత పెరగడమే కాక.. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగు తాయని నమ్మబలుకుతున్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సిసోడియా సూత్రధారి

## కస్టడీ కోరుతూ ..కోర్టుకు తెలిపిన ఇడి

న్యూఢిల్లీ,మార్చి10: ఢిల్లీ లిక్కర్ స్కామ్ సిసోడియానే ప్రధాన సూత్రధారినని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఆయన్ను విచారించాల్సి ఉందని తెలిపింది. ఇందుకోసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరింది. ఈడీ వాదనను సిసోడియా లాయర్ ఖండించారు. సిసోడియా ఇంట్లో గతంలో తనిఖీలు చేస్తే ఏమీ దొరకలేదని చెప్పారు. సిసోడియా స్కామ్ లో ఉన్నట్టుగా ఏ ఒక్క ఆధారం లేదని వాదించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియా బెయిల్ ఫిటిషన్ పై రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. బెయిల్ పిటిషన్ పై మార్చి 21న విచారిస్తామని కోర్టు ప్రకటించింది. మార్చి 21 వరకు సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు తెలిపింది. మరోవైపు 10రోజుల కస్టడీకి అప్పగించాలన్న ఈడీ ఫిటిషన్ ను కోర్టు రిజర్వ్ చేసింది. దీనిపై మార్చి 21న నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇక సీబీఐ అరెస్ట్ పై బెయిల్ ఇచ్చే టైమ్ లో కావాలనే ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన కోర్టుకు తెలిపారు. సిసోడియా తరుపున విజయ్ నాయర్ అన్ని తానై వ్యవహారించాడని ఈడీ కోర్టుకు తెలిపింది.

# రాష్ట్ర ప్రభుత్వ హామీలను ఉద్యోగులు నమ్మేస్థితిలో లేరు: బొప్పరాజు

విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో 26 జిల్లాల్లోని ఉద్యోగులూ తీవ్ర ఆందోళనతో ఉన్నారని ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు.ప్రభుత్వం ఇచ్చే హామీలను ఉద్యోగులు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. విజయవాడలోని ఏపీ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయం వద్ద ఏపీ ఐకాస అమరావతి ఉద్యోగులు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ గతంలో పేర్కొన్న విధంగా ఉద్యమ కార్యాచరణ ప్రకారమే ముందుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 20 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆందోళన కొనసాగిస్తామన్నారు.రాష్ట్ర నాయకత్వం నచ్చజెప్పినా ఉద్యోగులు అంగీకరించడం లేదని.. తిరిగి తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని బొప్పరాజు అన్నారు. ప్రభుత్వం జీతాలే చెల్లించలేని పరిస్థితుల్లో ఉందని.. ఇలాంటి పరిస్థితుల్లో వెనక్కి తగ్గితే బకాయిలు ఇస్తుందనే నమ్మకం లేదని చెప్పారన్నారు. ఉద్యమాన్ని కొనసాగించాలని.. అవసరమైతే కార్యాచరణను తీవ్రతరం చేయాలనే సూచనను రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వ్యక్తమైందని ఆయన తెలిపారు.అందుకే ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈనెలాఖరులోపు చట్టబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.



# అవినాష్ ను విచారిస్తున్న సీబీఐ



హైదరాబాద్, మార్చి 10, తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణకు వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి మరోసారి హాజరయ్యారు. ఈ ఉదయం జూబ్లీహిల్‌లోని తన నివాసం నుంచి అనుచరులతో బయల్దేరి కోఠిలోని సీబీఐ కార్యాలయానికి వచ్చారు. వివేక హత్య కేసులో ఎంపీ అవినాష్‌ను సీబీఐ విచారించడం ఇది మూడోసారి. ఇప్పటికే జనవరి 28న, ఫిబ్రవరి 24న రెండుసార్లు అవినాష్ రెడ్డిని విచారించారు. వైఎస్ వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయాడని తాను ఎవరికీ చెప్పలేదని వైఎస్ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. అప్పట్లో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వమే గుండెపోటు అంశాన్ని సృష్టించిందని అవినాష్ రెడ్డి ఆరోపించారు. సీబీఐ విచారణకు మూడో సారి హాజైన ఆయన విచారణ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలను మీడియాతో మాట్లాడారు. వైఎస్ వివేకానందరెడ్డి రెండో పెళ్లి చేసుకున్నారని.. ఇలా చాలా ముఖ్యమైన అంశమన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య సమయంలో ఓ లేక దొరికిందని.. ఆ లేఖను వివేకా అల్లుడు రాజశేఖర్రెడ్డి దాచి పెట్టారన్నారు. ఆ లేఖ విషయంపై దర్యాప్తు చేయడం లేదన్నారు. సీబీఐ విచారణ దారి తప్పుతోందని ఆరోపించారు. కంచే చేను మేసినట్లుగాసీబీఐ వ్యవహరిస్తోందని... కుటుంబంలో గొడవలను పట్టించుకోవడం లేదన్నారు.

వివేకా హత్య ఆస్తుల కోసమే జరిగిందని తేల్చిన అవినాష్ రెడ్డి

ఆస్తుల పంపకంలో వైఎస్ వివేకాకు.., కుమార్తె, అల్లుడికి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ఆస్తుల కోసమే హత్య జరిగిందని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. సీబీఐ అధికారులు మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పారని మీడియాకు తెలిపారు. కట్టుకథను అడ్డు పెట్టుకుని విచారణ చేస్తున్నారని.. సీబీఐ చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమన్నారు. సీబీఐ అధికారులు చెబుతున్న గూగుల్ టేకవుట్ ను టీడీపీ టేకవుట్‌గా అవినాష్ రెడ్డి అభివర్ణించారు. విచారణ విషయంలో సీబీఐ కూడా లీకులు ఇస్తోందని ఆరోపించారు. ఎనిమిది మంది సాక్షులు ఇచ్చిన సాక్ష్యాలను సీబీఐ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

నాపై ఆరోపణల వెనుక భారీ కుట్ర : అవినాష్ రెడ్డి

బెంగళూరు సెటిల్మెంట్ విషయంలో వచ్చిన సొమ్ము విషయంలో ఈ హత్య జరిగిందన్నదని నిజం కాదని.. ఆస్తుల కోసమే హత్య జరిగిందని అవినాష్ రెడ్డి మీడియా ముందు స్పష్టం చేశారు. తాను ఏ తప్పు చేయలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హామీ ఇస్తున్నానని వైఎస్ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. తనను లక్ష్యంగా చేసుకునే విచారణ చేస్తున్నారని.. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని చెప్పుకొచ్చారు. మూడో సారి సీబీఐ విచారణకు పిలవడంతో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరిగింది. దీంతో పులివెందుల నుంచి పెద్ద ఎత్తున అవినాష్ రెడ్డి అనుచరులు హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయం దగ్గర గుమికూడారు. అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు దగ్గరకు వచ్చినప్పుడుపెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విచారణలో భాగంగా ఈనెల ఆరో తేదీన హైదరాబాద్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఈనెల 4వ తేదీన పులివెందులలోని వైయస్ అవినాష్ రెడ్డి ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు కారణంగా ఆ తేదీన రాలేనని చెప్పారు. సిబిఐకి అవినాష్ రెడ్డి లేఖ రాశారు. దీంతో సిబిఐ అధికారులు ఈనెల 10వ తేదీన విచారణకు హాజరుకావాలని అవినాష్ రెడ్డి ఇంటికి వెళ్లి నోటీసులు జారీ చేశారు. దీంతో ఆయన మూడోసారి సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఈనెల 12వ తేదీన వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డిని కూడా విచారణకు హాజరు కావాలని ఇప్పటికే సిబిఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. వై.ఎస్. వివేకా హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సీబీఐ దాఖలు చేసిన కౌంటర్‌లో అవినాష్ రెడ్డిపై ప్రధానంగా అనుమానాలు వ్యక్తం చేసింది. వైఎస్ అవినాష్‌రెడ్డి, శివశంకర్ రెడ్డితో వివేకాకు రాజకీయ వైరుధ్యం పెరిగిందని సీబీఐ పేర్కొంది. ఎంపీ టికెట్ అవినాష్‌రెడ్డికి బదులు తనకు ఇవ్వాలని వివేకా కోరుకున్నారని తెలిపింది. తనకు ఇవ్వకపోయినా షర్మిల, విజయమ్మకు ఇవ్వాలని వివేకా పట్టుబట్టారని పేర్కొంది. వివేకా రాజకీయ కదిలికలు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని సీబీఐలో తెలిపింది. శివశంకర్‌రెడ్డితో కలిసి అవినాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి వివేకా హత్యకు కుట్ర పన్నినట్లు తెలుస్తోందని పేర్కొంది. హత్య జరిగిన రోజు రాత్రి వై.ఎస్. అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఇంటికి సునీల్ యాదవ్ వెళ్లాడని ఐదుగురితో కలిసి అవినాష్‌రెడ్డి హత్య స్థలానికి వెళ్లాడని తెలిపింది. నిందితులు హత్య జరిగిన స్థలాన్ని శుభ్రం చేశారని వివేకా శరీరంపై ఉన్న గాయాలు కనిపించకుండా బ్యాండేజీ కట్టారని కోర్టుకు సమర్పించిన కౌంటర్‌లో సీబీఐ పేర్కొంది. ఈ కోణంలోనే సీబీఐ విచారణ సాగుతున్నట్టు తెలుస్తోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తనను అరెస్ట్ చేయకుండా సీబీఐకి ఆదేశాలివ్వాలని కోరుతూ అవినాష్ రెడ్డి వేసిన రిట్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు కాసేపట్లో విచారణకు రానుంది. సీబీఐ తనను విచారించే సమయంలో ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని పిటిషన్‌లో కోరారు అవినాష్‌రెడ్డి. తన న్యాయవాది సమక్షంలోనే విచారణ చేయాలని ... పలుమార్లు కోరినా సిబిఐ తన అభ్యర్థనను అంగీకరించలేదన్నారు. 160 అఖిఖల నోటీస్ ఇచ్చారు

# ఎపిలో ఎమ్మెల్సీ ఎన్నికల హీట్

## పీడీఎఫ్ అభ్యర్థులకు రెబల్స్ బెడద
## అధికార పార్టీ వ్యతిరేకతపై టిడిపి ఆశ

విజయవాడ,మార్చి10 ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు రసకందాయంలో పడ్డాయి. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. రాజకీయంగా వేడి పుట్టిస్తున్నాయి. ఉద్యమ సంఘాలైన పీడీఎఫ్ అభ్యర్థులకు రెబల్స్ బెడదతోపాటు అసంతృప్తుల భయం వెంటాడుతోంది. వైసీపీ అభ్యర్థులు మాత్రం అధికార అండతో ప్రలోభాల పర్వం కొనసాగిస్తున్నారు. టీడీపీ మద్దతుదారులు మాత్రం ప్రభుత్వ వ్యతిరేకత.. ప్లస్ అవుతుందని నమ్ముతున్నారు. పట్టభద్రుల స్థానానికి 22 మంది, ఉపాధ్యాయ స్థానానికి 8 మంది బరిలో ఉన్నారు. సిట్టింగ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం స్థానంలో నెల్లూరు జిల్లాకు చెందిన బాబురెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి స్థానంలో ప్రకాశం జిల్లాకు చెందిన వెంకటేశ్వరరెడ్డిని యూటీఎఫ్, ఎస్టీయూ సంఘాలు బలపరుస్తున్నాయి. గత ఎన్నికల్లో వారికి సహకరించిన వైసీపీ.. ఇప్పుడు స్వయంగా అభ్యర్థులను నిలబెట్టింది. అయితే.. సిట్టింగ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి ప్రచారంలో అభ్యర్థుల వెంట ఎక్కడా కనిపించకపోవడం, సీనియర్ యూటీఎఫ్ నేత సోమచంద్రారెడ్డి వైసీపీకి పనిచేయడం చర్చనీయాంశంగా మారింది. దాంతోపాటు.. యూటీఎఫ్ అసంతృప్త నేత చిత్తూరుకు చెందిన శ్రీరామ్మూర్తి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన ఆయన.. పోటీలో ఉన్న మిగతావారంతా.. ఒకే సామాజికవర్గానికి చెందిన విషయాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. సామాజిక న్యాయం, మార్పు కోసం గెలిపించాలని శ్రీరామ్మూర్తి కోరుతున్నారు. ఇదిలావుంటే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి అధికార, ఆర్థిక బలం తోడు కావడం ప్రలోభాల పర్వానికి తెరలేపుతోందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నెల్లూరుకు చెందిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిని వైసీపీ బరిలోకి దించింది. ఆర్థికంగా బలవంతులైన ఆ ఇద్దరిని గెలిపించుకోవాలని అధికార పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. మూడు జిల్లాలకు చెందిన మంత్రులు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా ముఖ్య నేతలను కూడా రంగంలోకి దింపింది. సన్నాహక సమావేశాల తోపాటు నామినేషన్ కార్యక్రమానికి బడా నేతలందరూ తరలివచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రైవేటు విద్యాసంస్థల సంఘం రాష్ట్ర నేత కావడంతో ప్రైవేట్ టీచర్ల ఓట్లపై దృష్టి పెట్టారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు.

# సంపాదకీయం

శనివారం 11-03-2023

## మరో 2జీగా..లిక్కర్ స్కాం

లిక్కర్ స్కామ్.... గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్..! ఇప్పటికే ఢిల్లీ డిప్యూటీ సీఎంతో పాటు పలువురిని అరెస్ట్ కూడా చేసింది ఈడీ. గతేడాది నుంచి దూకుడు పెంచుకుంటూ వస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ.... అదే స్పీడ్ ను కంటిన్యూ చేసే పనిలో పడింది. ఇదే కేసుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా నోటీసులు అందుకున్నారు. ఇప్పటికే సీబీఐ ఓ దఫా విచారించింది. ఇప్పుడు ఈడీ వంతు వచ్చింది. ఢిల్లీకి విచారణకు రావాలంటూ తాజాగా నోటీసులు జారీ చేసింది. మరోవైపు ఢిల్లీ వేదికగా మహిళా బిల్లు అంశంపై దీక్షకు సిద్ధమవుతున్న కవితకు నోటీసులు రావటంతో షాక్ తిన్నట్లు అయింది. మార్చి 10న దీక్ష ఉండగా... 9వ తేదీనే విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు పంపటంతో... కవిత అరెస్ట్ తప్పదా అన్న చర్చ జోరందుకుంది. ఈ నేపథ్యంలో అసలు ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎలాంటి టర్న్ తీసుకోబోతుంది..? ఈ స్కామ్ వెనక పొలిటికల్ మైలేజీ వ్యూహాలు ఉన్నాయా..? ఎదురులేదని భావిస్తున్న కేసీఆర్ కు కళ్లెం వేసే ప్రయత్నాలు షురూ అయ్యాయా..? విచారణ సంస్థలతో బీజేపీ రాజకీయాలు చేస్తుందని అంటున్న బీఆర్ఎస్ ఏం చేయబోతుంది..? ఇది మరో 2జీ స్కాంగా మిగలబోతుందా..? ఫైనల్ గా అసలేం జరగబోతుంది..? అన్న ప్రశ్నలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్ట్ అయ్యారు. విచారణలో భాగంగా ఆయన... కవిత పేరు చెప్పటంతోనే ఆమెను ఈడీ విచారణకు పిలిచినట్లు తెలుస్తోంది. ఇక కవితకు మరోసారి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో... బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య డైలాగ్ వార్ షురూ అయింది. ఓ రేంజ్ లో నేతలు మాటల తుటాలు పేల్చుతున్నారు. ఇదీ కాస్త రాష్ట్ర రాజకీయాలను తెగ హీట్ ఎక్కించే దిశగా వెళ్తున్నట్లు కనిపిస్తోంది. ఈడీ చర్యలు అప్రజాస్వామికమని... బీజేపీ చేస్తున్న ప్రతీకార చర్యలుగా ఆరోపిస్తోంది బీఆర్ఎస్. తెలంగాణ పట్ల కేంద్రంలోని బీజేపీ సర్కార్ చూపుతున్న వివక్షతను ప్రశ్నిస్తున్నందుకే ఈ తరహా చర్యలకు బీజేపీ దిగిందని. అంటోంది. ఇందుకోసం దర్యాప్తు సంస్థలను వాడుతోందని తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. అంతేకాదు జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎదుగుదలను ఎదుర్కొలేకనే ఇలాంటి చర్యలకు దిగుతోందని దుయ్యబడుతోంది భారత రాష్ట్ర సమితి. 2014 కంటే ముందు తనదైన వ్యూహాలతో కాంగ్రెస్ ను బోల్తా కొట్టించింది బీజేపీ. అందులో ముఖ్యంగా అవినీతి ఆరోపణలు సింపుల్ గా చెప్పొచ్చు. ఓ దశలో యూపీఏ సర్కార్ అంటేనే అవినీతి... అవినీతి అంటేనే యూపీఏ సర్కార్ అనే స్థాయిలో బీజేపీ ప్రచారం చేయగల్గింది. ఈ విషయంలో భారీగా సక్సెస్ అయింది. ఇందులో ముఖ్యంగా 2జీ స్కామ్...! వీటితో పాటు మరికొన్ని కుంభకోణాలను ఆయుధాలుగా మార్చుకొని... ఢిల్లీ పీఠాన్ని చేజిక్కించుకున్న సంగతి అందరికీ తెలిసిందే..! సీన్ కట్ చేస్తే... సరిగ్గా ఈ స్ఫూర్తితోనే తెలంగాణలో కూడా ఇదే స్కెచ్ ను అమలు చేయాలని కమలనాథులు చూస్తున్నట్లు తాజా పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఓ రేంజ్ లో కల్వకుంట్ల కుటుంబంపై అవినీతి ఆరోపణల దాడిని పెంచి... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేలా వ్యూహాలను కూడా రచిస్తున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా ఇక్కడే వారికి కవిత కేసు ప్రధాన ఆయుధంగా మారినట్లు అయిందని చెప్పొచ్చు. లిక్కర్ కేసులో సౌత్ గ్రూప్ ను నడిపించినట్లు కవితపై వస్తున్న ఆరోపణల ద్వారా.... కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబసభ్యులపై అవినీతి ముద్ర వేసేందుకు మరింత లైన్ క్లియర్ అయిందన్న విశ్లేషణలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీనికితోడు మోదీకి ఉన్న క్లీన్ ఇమేజ్ ను కూడా కంపేర్ చేస్తూ... కేసీఆర్ ను టార్గెట్ చేసే దిశగా భారీ మంత్రాంగం నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ఓసారి 2జీ స్పెక్ట్రమ్ కేసు చూస్తే... నాడు మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఈ కుంభకోణాన్ని బీజేపీ ఎలా ఉపయోగించుకుందో గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. 2014 ఎన్నికలను రాజకీయంగా ఈ కేసు చాలా ప్రభావితం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. 2014 ఎన్నికల్లో బీజేపీ విజయం తర్వాత... ఈ కుంభకోణం విషయం మెల్లగా లైన్ తప్పిపోయింది. అయితే నాడు బలహీనమైన నేతగా ఉన్న మన్మోహన్ సింగ్ ను పడగొట్టేందుకు పని చేసిన ఇలాంటి అవినీతి అంశాలు...... ఇప్పుడు తెలంగాణలో బలమైన నేతగా పేరున్న కేసీఆర్ ను ఢీకొట్టగలవా అనేది కూడా హాట్ టాపిక్ గా మారింది. నిజం చెప్పాలంటే 2జీ స్కామ్ తీరుగానే... లిక్కర్ స్కామ్ ద్వారా తెలంగాణలో కూడా రాజకీయ పరిణామాలు మారే అవకాశం లేకపోలేదు. ఇది ఓ వైపు ఇలా ఉంటే... మరోవైపు ఈ అంశం మొత్తం కూడా కోర్టుల వద్ద ఏదో ఒక రూపంలో క్లోజ్ అవుతుంది. అయితే అప్పటికే రాజకీయంగా జరగాల్సింది చాలా జరిగిపోతుంది. అందుకు 2జీ స్కామే పెద్ద ఎగ్జాంపుల్..! 2జీ స్కామ్ చూస్తే చివరికి ఏం జరిగిందో తెలుసు... ఎలాంటి స్కామ్ లేదు... అందరూ నిర్దోషులే అని న్యాయస్థానమే సంచలన తీర్పు ఇచ్చింది. రేపటిరోజు లిక్కర్ కేసులోనూ ఇదే జరగొచ్చు.. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మాత్రం... బీజేపీకి అనుకూలంగా మారే అవకాశం పుష్కలంగా ఉంటుందని మాత్రం చెప్పొచ్చు. అంతేకాదు... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా లబ్ధి చేకూరే ఛాన్స్ లేకపోలేదు. నాడు 2జీ స్పెక్ట్రమ్ స్కామ్ ద్వారా బీజేపీ ఎలా లబ్ధి పొందిందో...అదే మాదిరిగా లిక్కర్ స్కామ్ లో కవిత పాత్ర ద్వారా కేసీఆర్ పై రాజకీయంగా పైచేయి సాధించవచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. 2014 సాధారణ ఎన్నికల్లో 2జీ స్కామ్ బీజేపీకి బలమైన ఆయుధంగా మారిన సంగతి తెలిసిందే. కానీ ఎన్నికలు జరిగిన ఆరేళ్ల తర్వాత... ఎలాంటి స్కామ్ జరగలేదని తేలిపోయింది. నిజానికి ఈ కుంభకోణం ఫలితంగా 15.03 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లడమే కాదు... దేశ రాజకీయ వ్యవస్థలో అతిపెద్ద ప్రకంపనలను సృష్టించింది. యూపీఏ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతియడమే కాకుండా... తమిళనాడులోని డీఎంకే సర్కార్ కు కూడా మచ్చగా మారింది. ఈ కేసులో ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలన్నీ కూడా బీజేపీకి కలిసొచ్చాయి. మీడియా సంస్థల సహకారంతో అతి పెద్ద మైలేజీని సొంతం చేసుకోగల్గింది కాషాయపార్టీ.ప్రస్తుతం ఇదే పరిస్థితి ఢిల్లీ లిక్కర్ కేసులో జరుగుతుందా..? అన్న చర్చ కూడా మొదలైంది. ఈ ఆరోపణలతో ఓ రేంజ్ లో ప్రచారానికి తెరలేపటం ద్వారా... తెలంగాణలో రాజకీయంగా అవకాశాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం లేకపోవటంతో కేసీఆర్ చాలా సులువుగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. అయితే ప్రస్తుతం ఆయన కుమార్తెకు ఈడీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో కాస్త టఫ్ పరిస్థితులనే ఫేస్ చేయాల్సి వస్తోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సైకిల్ ఎక్కుతున్న కామ్రేడ్స్

విజయవాడ, మార్చి 10, ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు కొత్త పొత్తులకు దారి తీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించుకోవాలని లెఫ్ట్ పార్టీలు, టీడీపీ నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. వైఎస్ఆర్‌సీపీని ఓడింటి తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు తెలుగుదేశం, వామపక్షాలు కలిసి పని చేయాలని నిర్ణయించకున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరస్పర సహకారంపై ఈ పార్టీల మధ్య ఓ అవగాహన కుదిరింది. మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవులకు ఈ నెల 23న పోలింగ్ జరుగనుంది. ఇందులో టీడీపీ మూడు పట్టభద్ర స్థానాలకు బరిలోకి దిగింది. ఉపాధ్యాయ స్థానాలకు మాత్రం పోటీ చేయడం లేదు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల అనుబంధ ఉపాధ్యాయ సంఘాలు పీడీఎఫ్ కూటమిగా ఏర్పడి పట్టభద్ర, ఉపాధ్యాయ స్థానాలన్నింటిలోనూ పోటీ చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే.. సాదారణ ఎన్నికల్లోలా మెజార్టీ చూడరు. యాభై శాతం ఓట్లు ఖచ్చితంగా తెచ్చుకోవాలి. ఇందుకోసం భిన్నమైన కౌంటింగ్ ప్రక్రియ ఉంటుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్య ఓట్లు ఉంటాయి. ఓటరు తనకు బాగా నచ్చిన వారికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి మిగిలిన వారికి రెండో ప్రాధాన్య ఓటు.. మూడో ప్రాధాన్య ఓటు వేయవచ్చు. ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్య ఓట్ల ద్వారా ఏ అభ్యర్థీ గెలవకపోతే రెండో ప్రాధాన్య ఓట్లు, ఆ తర్వాత మూడో ప్రాధాన్య ఓట్లు కూడా లెక్కిస్తారు. అన్నీ కలిపి ఎవరికి ఎక్కువ వస్తే వారు గెలిచినట్లు ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్య ఓట్లు చాలినన్ని ఎవరికీ రాకపోతేనే మిగిలిన రౌండ్ల లెక్కింపు జరుగుతుంది. అందుకే రెండో ప్రాధాన్య ఓట్లు కూడా కీలకంగా మారాయి. వైఎస్ఆర్‌సీపీ మొత్తం పట్టభద్ర, ఉపాధ్యాయ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఆ పార్టీ అభ్యర్థులు ఎక్కడా గెలవకుండా చేసేందుకు పరస్పరం సహకరించుకోవడానికి టీడీపీ, వామపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. పట్టభద్ర స్థానాల్లో రెండో ప్రాధాన్య ఓట్లు పరస్పరం వేసుకుందామని, దీనికి బదులుగా ఉపాధ్యాయ స్థానాల్లో తమకు మద్దతివ్వాలని వామపక్షాలు టీడీపీని కోరినట్లుగా తెలుస్తోంది. టీడీపీ ప్రతినిధులు కూడా అంగీకరించినట్లుగా తెలు?సతోంది. పట్టభద్ర స్థానాల్లో వామపక్షాలు మొదటి ప్రాధాన్య ఓటును తమ వారికి వేసుకుని రెండో ప్రాధాన్య ఓటును టీడీపీకి వేస్తాయి. అలాగే టీడీపీ కూడా మొదటి ప్రాధాన్య ఓటును తనకు వేసుకుని రెండో ప్రాధాన్య ఓటును వామపక్షాల అభ్యర్థులకు వేస్తుంది. దీనికి బదులుగా ఉపాధ్యాయ స్థానాల్లో పీడీఎఫ్ అభ్యర్థులను టీడీపీ బలపరచాలని ఆ పార్టీలు కోరాయి. ఈ ప్రతిపాదనకు అనుగుణంగా తమ మద్దతు టీడీపీ అభ్యర్థులకు ఉంటుందని.. ఏ క్షణమైనా ఈ అంశంపై రెండు పార్టీలు ప్రకటన చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వామపక్ష పార్టీలు కొంత కాలంగా వైఎస్ జగన్ ప్రభుత్వంపై పోరాడుతున్నాయి. అయితే ఎప్పుడూ పొత్తుల ప్రస్తావన రాలేదు. కలసి పని చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. స్థానిక ఎన్నికల్లోనూ ఎవరికి వారు పోటీ చేశారు. ఇప్పుడు వామపక్షాలు కూడా తెలుగుదేశం పార్టీతో కలిసేందుకు సిద్ధం కావడంతో... ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీరి సహకారం.. కలిసి వస్తే.. తదుపరి సాధారణ ఎన్నికల్లో ఇలాంటి సహకారంపై చర్చించే అవకాశం ఉంటుంది. అదే జరిగితే.. మహాకూటమి తరహాలో టీడీపీ, జనసేన, లెఫ్ట్ పార్టీల కూటమి ఏర్పడే అవకాశం ఉంటుంది.

# అంగన్ వాడీ మెనూలో మునగ



గుంటూరు, మార్చి 10, అంగన్‌వాడీలకు అందించే ఆహారంలో మునగాకును ప్రభుత్వం చేర్చింది. ఇప్పటి వరకు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన మెను విజయవంతం అవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని చూస్తోంది ప్రభుత్వం. పోషల విలువలు ఎక్కువ ఉండే మునగాకు వారానికి రెండు రోజులు అందివ్వనున్నారు. దీని వల్ల గర్భిణులు బాలింతలు, చిన్నారల ఆరోగ్య సమస్యలకు చెక్ చెప్పవచ్చని ఆలోచన. మునగాకు చేసే మేలు మరే ఇతర ఆకు కూరలు చేయవని చాలా మంది నమ్ముతున్నారు. రోజువారి ఆహారంలో దీన్ని భాగంగా చేసుకోమని వైద్యులు కూడా చెబుతున్నారు. పసిబిడ్డలకు పాలిచ్చే తల్లులు మునగాకును తీసుకుంటే పిల్లల ఆరోగ్యం బాగుంటుంది. దీన్ని ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. మునగాకులో పోషకాలు, ఖనిజాలు, ఫైబర్ ఉంటాయి. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. మునగాకులో ఉంటే ఫ్లేవానాయిడ్లు కారణంగా రక్తపోటును తగ్గిస్తుంది. చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, రక్తంలో చక్కెర, కొవ్వులను నియంత్రించి.. గుండె పని తీరు మెరుగు పరచడంలో ఇది బాగా పని చేస్తుంది. అందుకే దీన్ని అంగన్‌వాడీ మెనూలో చేర్చాలని ప్రభుత్వం ప్లాన్ చేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టింది. ఓ గ్రామంలో మునగ చెట్లను పెంచి ఆ చెట్టు నుంచి వచ్చే ఆకులను గర్భిణులకు, బాలింతలకు అందజేసింది. మునగాకు పప్పు, మునగాకు కూర ఇలా ఏదో రూపంలో లబ్దిదారులకు అందజేసింది. వారానికి రెండు రోజులు దీన్ని ఇవ్వాలని ఇప్పుడు నిర్ణయించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్బణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మునగ చెట్ల పెంపకం చేపట్టారు. వారంలో రెండు రోజుల పాటు మునగ ఆకుతో చేసిన కూరను వడ్డిస్తారు. ప్రతి రోజు మొదటి ముద్ద మునగాకు పొడితో తీసుకునేలా ప్రయత్నిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

తల్లుల మెనూ

సోమవారం- అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర

మంగళవారం- అన్నం, టమోటా పప్పు, కోడిగుడ్డు కూర

బుధవారం-అన్నం, ఆకుకూర పప్పు, కోడిగుడ్డు కూర

గురువారం- ఎగ్‌ఫ్రైడ్‌రాస్, ఆకుకూర పప్పు, కూరగాయలతో సాంబారు

శుక్రవారం- అన్నం, బీరకాయ పప్పు, మునగాకు/పాలకూరతో గుడ్డుకూర

శనివారం- వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, ఉడికించిన కోడి గుడ్డు

చిన్నారుల మెనూ

సోమవారం- అన్నం, దోసకాయ పప్పు, ఉడికించిన గుడ్డు

మంగళవారం- పులిహోర, టమోటా పప్పు, కోడిగుడ్డు కూర

బుధవారం-అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు

గురువారం- అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో సాంబారు, ఉడికించిన కోడిగుడ్డు

శుక్రవారం- అన్నం, బీరకాయ పప్పు, మునగాకు/పాలకూర, ఉడికించిన కోడి గుడ్డు

శనివారం- వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, ఉడికించిన కోడి

# 2 లక్షల నుంచి 5 లక్షలు...

## పిల్లల ముఠాలో కొత్త విషయాలు

విజయవాడ, మార్చి 10, మహారాష్ట్రలో అదృశ్యమైన బాలుడు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో దొరికిన కేసులో కూపీ లాగిన పోలీసులకు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో అరెస్ట్ అయిన పగడాల శ్రావణి, శిల్ప ఇచ్చిన సమాచారంతో కేసులో మరిన్ని కోణాలను పోలీసులు వెలికితీశారు. మరో ముగ్గురు పిల్లలను కూడా అమ్మేసినట్టు తేలింది. ఈ ముఠా స్కేచ్‌లు విన్న పోలీసులకే మైండ్ బ్లాంక్ అయింది. సంతానం లేని దంపతులు, లోపాలు ఉన్న సంతానం కలిగిన తల్లిదండ్రులే టార్గెట్‌గా ఈ ముఠా వ్యాపారం చేసింది. ఇలా ఉమ్మడి కృష్ణా జిల్లాలలో నలుగురు పిల్లలను పోలీసలు గుర్తించారు. వారిని తీసుకొచ్చి అసలు తల్లిదండ్రులకు అప్పగించారు. హైదరాబాద్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌లకు ఎగ్ డోనర్ ఏజెంట్‌గా పని చేస్తోంది శ్రావణి, గుజరాత్‌కు చెందిన రంజిత అలియాస్ సుల్తానాతో కలిసి ఈ దందా సాగిస్తోంది. ఆమె సికింద్రాబాద్‌లో ఉంటున్న సుల్తానా, నూర్జాహాన్, షమీరాతో కలిసి ముఠాగా ఏర్పడి పిల్లలను విక్రయించేవాళ్లు. ఈ ముఠా విక్రయించిన పిల్లలను పోలీసులు వెతికి పట్టుకున్నారు. బ్రాహ్మణ బజారులో ఉంటున్న జయలక్ష్మి అనే మహిళ కు ఓ బాలుడిని అమ్మారు. ఇంకో వ్యవసాయ కుటుంబానికి మరో బాలుడిని అమ్మారు. వాళ్లకు ఉన్న సంతానం మానసిక వికలాంగులు కావడంతో వాళ్లకు ఓ బిడ్డను అమ్మారు. మరో ఫ్యామిలీలో అంతా ఆడపిల్లలనే అన్న కారణంతో మరో బిడ్డను కొనుగోలు చేసింది. విక్రయంలో ఈ ముఠా చాలా తెలివిగా వ్యవహరించింది. వారి వారి కొనుగోలు శక్తిని బట్టి పిల్లలను విక్రయించే వాళ్లు. రెండు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల వరకు పిల్లలను అమ్మేవాళ్లు. ఇలా అమ్మేటప్పుడు కొనేవాళ్లకు అనుమానం రాకుండా ఉండేలా... రకరకాల కారణాలు చెప్పేవాళ్లు. తల్లిదండ్రులు చనిపోయారని... సంతానం ఎక్కువై పెంచలేకపోతున్నారని మరికొందరికి చెప్పేవాళ్లు. మహారాష్ట్రలోని పర్బానీలో చిన్నారుల కిడ్నాప్‌లు ఎక్కువ ఉండటంతో అక్కడి పోలీసులకు అనుమానం వచ్చింది. అసలు ఏం జరుగుతోందని నిఘా పెట్టారు. దీంతో తీగ లాగితే ఉమ్మడి కృష్ణా జిల్లాలో డొంక కదిలింది. ముంబయిలో కిడ్నాప్ అయిన బాలుడు ఏడాది తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జగ్గయ్యపేట ప్రాంతంలోని దేవుపాలెం గ్రామంలో ప్రత్యక్షమయ్యాడు. జగ్గయ్యపేటలోని ఒక ప్రైవేట్ స్కూలులో ప్రస్తుతం ఆ బాలుడు చదువుతున్నాడు. ముంబయిలో 2022లో బాలుడు కిడ్నాప్‌కు గురైనట్లుగా కుటుంబ సభ్యులు అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో అక్కడ పోలీసులకు విజయవాడకు చెందిన మహిళ బాలుడిని తీసుకువెళ్లినట్లుగా గుర్తించారు. ఆమె బాలుడిని జగయ్యపేటలోని ఓ మహిళకు 2లక్షల రూపాయలకు అమ్మేసింది. ఆమె దేవుపాలెంలోని తమ బంధువులకు మూడు లక్షల రూపాయలకు బాలుడిని ఇచ్చేసింది. అప్పటి నుంచి అదే కుటుంబంలో పెరుగుతున్న ఆ బాలుడు జగ్గయ్యపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. అంతా వారి పిల్లాడే అనుకుంటున్న టైంలో పోలీసులు వచ్చి ఆ బాలుడిని తీసుకెళ్లిపోయారు. మహారాష్ట్రకు చెందిన ఫ్యామిలీ బిడ్డగా చెప్పడంతో అంతా ఆశ్చర్యపోయారు. పాఠశాల వార్షికోత్సవంలో సందడి చేస్తున్న సదరు బాలుడిని పోలీసులు గుర్తించి తీసుకెళ్లారు. ఆధారాలతో పోల్చి చూశారు. మహారాష్ట్ర పోలీసులు, స్థానిక పోలీసులు మాట్లాడుకొని గతంలో కిడ్నాప్ అయిన బాలుడు ఈ బాలుడు ఒక్కడే అని నిర్దారణకు వచ్చారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు బాలుడిని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. ఎస్ఐ రామారావు సహకారంతో మహారాష్ట్ర పోలీసులు కేసు పత్రాలు చూపించి, బాలుడిని తీసుకెళ్లిపోయారు. ఏడాదిగా పెంచుకుంటున్న బాలుడిని హఠాత్తుగా పోలీసులు తీసుకువెళ్ళిపోవటంతో పెంచుకున్న తల్లి, కుటుంబ సభ్యులు బోరుమంటున్నారు. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ కేసులో కిడ్నాప్ చేసిన విజయవాడకు చెందిన మహిళ శ్రావణి, మధ్యవర్తిగా వ్యవహరించిన జగ్గయ్యపేటకు చెందిన మరో మహిళను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వాళ్లను విచారించడంతో బాలుడి ఆచూకీ లభించిందని, పూర్తి సమాచారం సేకరించి, కేసుకు సంబందించిన ఎఫ్ఐఆర్ పత్రాలు, ఇతర వివరాలు తెలుసుకొన్న తరువాతే బాలుడిని మహారాష్ట్ర పోలీసులకు అప్పగించారు.

# రఘురామరాజుపై ఎందుకు బ్యాక్ స్టెప్.. ?

ఏలూరు, మార్చి 10,వైసీపీ అధినేత జగన్ నరసాపురం పార్లమెంటు సభ్యుడు రఘురామ కృష్ణరాజు విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఆయనను పార్టీ నుంచి ఇప్పటికే బహిష్కరించాల్సి ఉంది. అలాగే స్పీకర్ కు ఆయనపై ఇచ్చిన అనర్హత వేటు విషయంలోనూ ఫాలో అప్ లేదు. ఎందుకిలా? అని పార్టీలో చర్చ జరుగుతుంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజును మూడేళ్ల నుంచి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కిందిస్థాయి పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతుంది. ఆయనపై కనీస చర్యలు లేకపోవడంతో జగన్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్న ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది. ఆయన ఆ ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం దొరకడం లేదు. ఇటీవల నెల్లూరు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలపై పరోక్ష చర్యలైనా జగన్ తీసుకున్నారు. రఘురామ కృష్ణరాజుతో పోలిస్తే పార్టీపైనా, ప్రభుత్వంపైనా వారి విమర్శలు పెద్దగా ఘాటుగా లేకపోయినా వెంటనే హడావిడిగా ఇన్‌ఛార్జులను నియమించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి పార్లమెంటు సభ్యుడు ఆదాల ప్రభాకర్ రెడ్డిని, వెంకటగిరి నియోజకవర్గానికి నేదురుమిల్లి రామ్‌కుమార్ రెడ్డిని నియమించారు. మరోవైపు పశ్చిమ గోదావరి జిల్లాలోనే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారంటూ కొత్తపల్లి సుబ్బారాయుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు కూడా. జిల్లా కేంద్రాల ఏర్పాటుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసన తెలియజేసినందుకు కొత్తపల్లిని పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేశారు. వారి కంటే ఎక్కువగా ప్రతి రోజూ రచ్చ బండ పేరుతో ప్రతి అంశంపై ప్రభుత్వంతో పాటు జగన్ ను, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తున్నారు. సర్వేలు చేయిస్తున్నారు. వైసీపీ ఓటమి ఖాయమని చెబుతున్నారు. కానీ జగన్ మాత్రం ఎలాంటి చర్యలకు పూనుకోవడంపై పార్టీ నేతల నుంచి కార్యకర్తల వరకూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రఘురామ కృష్ణరాజు విమర్శలు ప్రారంభించిన తొలినాళ్లలోనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే సరిపోయేది కదా? అన్న ప్రశ్న తలెత్తింది. నరసాపురం పార్లమెంటుకు ఉప ఎన్నికలు జరిగితే వైసీపీకి ఇబ్బందులు వస్తాయని జగన్‌కు ఏదైనా సర్వే నివేదిక అందిందా? అన్న చర్చ కూడా జరగుతుంది. అయితే పార్టీ నుంచి బహిష్కరించినా, సస్పెండ్ చేసినా ఉప ఎన్నికలు రావు. రఘురామ కృష్ణరాజు స్వతంత్రంగా ఎంపీగానో, మరో పార్టీకి అనుబంధ సభ్యుడిగానో చేరవచ్చు. అప్పుడు విమర్శలు చేసినా వాటికి పెద్ద విలువ ఉండదు. ప్రజలతో పాటు కార్యకర్తలు కూడా విపక్ష పార్టీల విమర్శలుగానే చూస్తారు. కానీ జగన్ సస్పెండ్ చేయలేదు. బహిష?కరణ చేయలేదు. కేవలం స్పీకర్ పై అనర్హత వేటుకు సంబంధించి ఫిర్యాదు చేసి వదిలేశారు. దీంతో రఘురామ కృష్ణరాజు రోజూ రచ్చబండ ఏర్పాటు చేసి దుమ్ము దులుపుతున్నారు. ఇక ఎన్నికలకు ఏడాదికి మించి సమయం లేదు. ఆయనను ఇప్పటికైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందుకు చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం అయితే బలంగా వినపడుతుంది. కానీ జగన్ ఎందుకు భయపడుతున్నారన్నది ఎవరికీ అర్థం కాని ప్రశ్న.

## గ్రామ సచివాలయాల్లో భారీ ఖాళీలు... 10 శాతమే భర్తీ

విజయవాడ, మార్చి 10, ధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనా వ్యవహారాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయ విభాగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇప్పటికే సచివాలయాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. విభాగాల వారీగా ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఇటీవల లెక్కించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,995 ఉద్యోగాలు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యమైన విభాగాల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. గ్రామ వార్డు సచివాలయాలను మరింత బలోపేతం ?యడానికి అవసరమైన చర్యలపై దృష్టి సారిస్తోంది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో ఎక్కువగా పశు సంవర్ధక శాఖలోనే ఉన్నట్లు గుర్తించారు. పశు సంవర్ధక శాఖలో 4,765 పశు సంవర్ధక సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యుత్ శాఖలో గ్రేడ్ 2 విభాగాల్లో 1127 ఖాళీలు ఉన్నాయి. ఉద్యానవన సహాయకుల పోస్టులు 1496ఖాళీ ఉన్నాయి. గ్రేడ్ 3 మహిళా పోలీస్ పోలీస్ పోస్టులు 1092 ఖాళీగా ఉన్నాయి గ్రామ సర్వేయర్ పోస్టులు 1027 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.గ్రామ,వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో వేటిని త్వరగా భర్తీ చేయాలి, ఏ ఉద్యోగాలతో ప్రజలతో అవసరం ఉంటుందనే ప్రాతిపదికన ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం సూచించింది. ఏ శాఖలో నియామకాలు అవసరం లేదనే దానిపై ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మహిళా పోలీస్, గ్రామ సర్వేయర్ విభాగంలో సహాయక పోస్టులు, మునిసిపల్ పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోకి వచ్చే వార్డు సౌకర్యాల కార్యదర్శులు, ప్లానింగ్, రెగ్యులేటరీ కార్యదర్శులు, పారిశుద్యం, పర్యావరణ కార్యదర్శులు, విద్యా, వార్డు అడ్మినిస్ట్రేషన్, వెల్ఫేర్ సెక్రటరీ పోస్టుల్ని ప్రస్తుతం భర్తీ చేయకూడదని నిర్ణయించారు. వీటిలొ దాదాపు 3,905 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరికొన్ని పోస్టుల్ని భౌగోళిక అవసరాలు, స్థానిక ప్రాధాన్యతల ఆధారంగా భర్తీ చేయాలని నిర్ణయించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై టీడీపీ దృష్టి

విజయవాడ, మార్చి 10, అందుకే తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై దృష్టి పెట్టింది. చంద్రబాబు మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ఎన్నికల్లో పట్టు సాధించి ఎలాగైనా తమ పార్టీ నేతలను మండలికి తీసుకురావాలని భావిస్తున్నారు. సాధారణ ఎన్నికలకు ముందు ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే చాలా రకాలుగా పార్టీకి ఉపయోగపడుతుంది. ఒకటి ప్రభుత్వంపై వ్యతిరేకత అంచనాను వేయడానికి ఈ ఎన్నికలు ఉపయోపడతాయి. మరొకటి పొత్తులతో వచ్చే పార్టీల అధిక సీట్లు కోరకుండా తమ బలమేంటో చెప్పుకునేందుకు వీలుంటుంది. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం టీడీపీ ఏపీ?టీఫ్‌కు మద్దతు ప్రకటించింది. పశ్చిమ రాయలసీమ పరిధిలోని కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ తరుపున భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. తూర్పు రాయలసీమకు సంబంధించి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ ఉన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వేపాడ చిరంజీవిరావును బరిలోకి దించారు. అయితే మూడు ప్రాంతాల్లో ఎన్నికలు జరుగుతుండటంతో ఖచ్చితంగా గెలిచి తీరాలని చంద్రబాబు నియోజకవర్గ ఇన్‌ఛార్జులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకునేలా వ ్రా ్య ఎ ా ల న ు రూపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వంపై యువతలో వ్యతిరేకత ఎక్కువగా ఉందని తెలుగుదేశం పార్టీ అంచనా వేస్తుంది. నిరుద్యోగ సమస్య పెరిగి పోవడం, పరిశ్రమలు రాకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గడం వంటి కారణాలతో గ్రాడ్యుయేట్లు తమకు అండగా నిలుస్తారని భావిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు కూడా తమకు అండగా నిలుస్థారన్న భరోసాలో చంద్రబాబు ఉన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే యువతతో పాటు ఉద్యోగులు కూడా తమవైపే ఉన్నారన్నది స్పష్టమయ్యే అవకాశముంది. ఈ అవకాశం ద్వారా తమకు రాజకీయంగా రానున్న కాలంలో అనేక ప్రయోజనాలు వాటంతట అవే దక్కుతాయని భావిస్తున్నారు. అందుకోసం తరచూ టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ నేతలను చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారు.

# అమ్మ వద్దకు దారేది..?

కర్నూలు, మార్చి 10, అడవిలో పెద్ద పులి? అడవి బయట పులి కూనలు? ఎరక్కపోయి ఇరుక్కుపోయాయి పిల్ల పులి కూనలు. ఆహారం కోసం వచ్చి తల్లీపిల్లలు వేరైపోయాయి. గత నాలుగు రోజులుగా తల్లి ప్రేమ కోసం పిల్లలు విలవిలలాడున్నాయి. జాడలేని తల్లి కోసం కలవరం చెందుతున్నాయి. తల్లీ పిల్లలను కలిపడం.. ఫారెస్ట్ సిబ్బందికి ఇదో బిగ్ టాస్క్‌గా మారిపోయింది. పులికూనలను వదిలిపెట్టి వెళ్లిన తల్లి పులి కోసం ఆపరేషన్ మదర్ టైగర్ కొనసాగుతూనే ఉంది. తల్లి చెంతకు పులికూనులను చేర్చడం కోసం అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పెద్ద గుమ్మాడపురం అటవీ ప్రాంతంలో పులి అడుగుజాడలను గుర్తించిన అధికారులు, ఆ ప్రాంతంలో పులి సంచరిస్తుందని తెలుసుకున్నారు. ఆత్మకూరు డిఎఫ్ఓ కార్యాలయం నుంచి నల్లమల్ల అడవిలోని ముసలిమడుగు బేస్ క్యాంప్ పరిసరాల్లో ఉన్న మదర్ టైగర్ పరిసరాల్లోకి 6 వాహనాల్లో పులి కూనలను తరలించారు.రాత్రంతా ముసలిమడుగు ప్రాంతాల్లో తల్లి పులి కోసం వేచిచూశారు ఫారెస్ట్ అధికారులు. తల్లిపులి రాకపోవడంతో పులి పిల్లలను ఆత్మకూరు డీఎఫ్ఓ కార్యాలయానికి మళ్లీ తరలించారు. తెల్లవారితే ఎండ వేడిమికి పులి పిల్లలు ఇబ్బంది పడతాయనే ఉద్దేశంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. మిగతా ప్రాంతాల్లో ట్రాప్ కెమెరా, ప్లగ్ మార్క్స్ ఆధారాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. ఔఅం ఆదేశాల ప్రకారం.. 300 మంది సిబ్బంది.. 50 మంది అటవీ శాఖ అధికారులతో ఆపరేషన్ కొనసాగిస్తున్నారు అధికారులు. ప్రస్తుతం నంద్యాల జిల్లా ఆత్మకూరు డిఎఫ్ ఓ కార్యాలయంలో పులికూనలు ఉన్నాయి. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పులి కూనలను మానిటరింగ్ చేస్తున్నారు ఫారెస్ట్ అధికారులు. పులికూనల ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వస్తుండటంతో తొలిసారి సీసీ కెమెరాలు



ఫుటేజ్ రిలీజ్ చేసింది ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్. పులి పిల్లలకు పాలు, ఉడకబెట్టిన చికెన్ లివర్‌ను ఆహారంగా అందిస్తున్నారు. కేవలం ఆహారం అందించేందుకే పులి కూనల గదిలోకి సిబ్బందికి అనుమతి. పులి కూనలను ముట్టుకోకుండానే నీరు ఆహారం అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. ముసలిమడుగు రేంజ్ దోవ కుంట ప్రాంతంలో పులి తిరుగుతుందనేది ఓ అవగాహన.. కానీ అది ఖచ్చితంగా ఎక్కడ ఉందనేది తెలియడం లేదు. ఒకవేల పులి ఆచూకీ కనిపెట్టినా.. కూనలను తీసుకెళ్లినా.. మనుషులు తాకిన పిల్లలను తల్లి తన వడికి చేర్చుకుంటుందా లేదా అనేది పెద్ద సందేహం.ఆత్మకూరు డిఎఫ్ఓ కార్యాలయం నుంచి నల్లమల అడవిలోని ముసలిమడుగు బేస్ క్యాంప్ పరిసరాల్లో ఉన్న మదర్ టైగర్ చెంతకు 6వాహనాల కాన్వాయ్ లో పులి కూనలను తరలించారు. అంతకుముందు ముసలి మడుగు గ్రామం అడవి ముక్కల ప్రాంతంలో పెద్ద పులి సంచారాన్ని గొర్రెల కాపరి గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో తల్లి పులి చెంతకు పిల్లలను తీసుకువెళ్లే సాహసోపేతమైన అటవీ శాఖ అధికారుల ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.ఫీల్డ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో తల్లి చెంతకు నాలుగు ఆడ పులి పిల్లల తరలింపును చేపట్టారు. మనుషులు తాకిన పిల్లలను తల్లి తన వడికి చేర్చుకుంటుందా లేదా అనే ఉత్కంఠ ఓవైపు?కూనలు కనిపించక తల్లడిల్లిపోతున్న తల్లి పులి అత్యంత ప్రమాదకరంగా మారి దాడి చేస్తుందేమోననే భయం మరోవైపు?వీటి నడుమే పులి పిల్లలు అరుస్తున్న ఆర్టిఫిషీయల్ సౌండ్స్ చేస్తూ తల్లి రాక కోసం వెయిటింగ్. ప్రత్యేక ఎంక్లోజర్ లో పిల్లలను ఉంచి తల్లి స్పందన బట్టి పిల్లలను తల్లి వద్దకు చేర్చే ఆపరేషన్ ఇది. అందరిలో ఉత్కంఠను పెంచేసింది. పెద్ద పులి అడుగు జాడలున్న చోటంతా తిరిగారు. అడవిలో ఈ నాలుగు పులి పిల్లలను వదిలి పులి కూనల అరుపులతో కృత్రిమ శబ్దాలు చేస్తూ పెద్దపులిని అక్కడికి రప్పించేందుకు ప్రయత్నం చేశారు. ఇలా అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు అడవిలో ఆపరేషన్ కొనసాగింది. తల్లి పులి జాడ కానరాలేదు. తెల్లవారాక ఎండవేడికి పులి పిల్లలు ఇబ్బందుల అవుతాయనే ఉద్దేశంతో ఆపరేషన్ టైగర్ ౧-108 నిలిపేశారు ఫారెస్ట్ అధికారులు. తర్వాత పులి పిల్లలను ఆత్మకూరులోని డీఎఫ్‌వో కార్యాలయానికి తరలించారు. అర్ధరాత్రి అడవిలో అత్యంత సాహసోపేతంగా చేపట్టిన ఆపరేషన్ సఫలం కాకపోవడంతో అటవీ అధికారులు తమ ముందు మిగిలి ఉన్న ఆప్షన్స్‌ను పరిశీలిస్తున్నారు.ఒకవేళ పులి కూనలను తిరుపతి జూ లో ఉన్న ఇనిషియేటివ్ ఎన్‌క్లోజర్‌కి తరలించాల్సి వస్తే అవి ఎదిగాక వాటిని మళ్లీ అడవిలోకి వదిలేందుకు వేట వంటివి నేర్పిస్తామంటున్నారు అధికారులు.

## మూడు రోడ్డు ప్రమాదాలు..ఇద్దరు మృతి

విజయవాడ రాష్ట్రంలో శుక్రవారం ఉదయం జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా మార్కాపురం లోని కంభం రోడ్ లో బ్రహ్మంగారి గుడి వద్ద శివశక్తి ట్రాన్స్పోర్ట్ లారీ ఒక వ్యక్తి మీదకు ఎక్కియడంతో వ్యక్తి మృతి చెందాడు. మృతుడు మిసాల మీరావలి (45) ఎస్ అర్ ఎం టీ లారి డ్రైవర్ కర్నూలు పట్టణవాసి. మరో ఘటన గుంటూరు జిల్లా పొన్నూరు దగ్గర జరిగింది. ఐజీ త్రివిక్రమ వర్మ క్యాంప్ క్లర్క్ ప్రయాణిస్తున్న కారు బోల్తా పడింది. నిడుబ్రోలు, ఇంటూరు మధ్య కారు కాలవలోకి దూసుకెళ్ళింది. కారులో నలుగురు ప్రయాణిస్తున్నారు వారిలో ఇద్దరకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పొన్నూరు లోని ప్రవేటు హాస్పటల్ కు తరలించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు పాలకొల్లు పట్టణానికి చెందిన బుద్ధ చంద్రావతి(80)గా గుర్తించారు. ఒక వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది.

## తన అన్న చేతబడి చేస్తున్నాడని అనుమానం

### అన్న పళ్లు పీకేసిన తమ్ముడు

కాకినాడ కాకినాడ జిల్లాలో దారుణం జరిగింది. చేతబడి నేపథ్యంలో సోదరుల మధ్య ఘర్షణ చెలరేగింది. కాకినాడ – నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన పసగుడుగుల చినబాబుపై, తమ్ముడు శ్రీనివాస్ దాడి చేసారు. తన కుమారునికి అనారోగ్యం కలగడంతో తన అన్న చేతబడి చేశాడని అనుమానంతో శ్రీనివాస్ వికలాంగుడైన అన్నపై దాడి చేసాడు. అన్నవి నాలుగు పళ్ళు పీకేశాడు.

## అన్యాయం జరుగుతుందని ఎందుకు స్పందించడం లేదు

### మాజీ మంత్రి అయ్యన్న ఆగ్రహం

విశాఖపట్నం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 37 మంది పోటీ చేస్తున్నారని,వీరిలో విద్యావంతులు అదిక శాతం ఉన్నారని,ఓటేసే ముందు విజ్ఞతతో ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు పట్టభద్రులను కోరారు.వైసీపీ అభ్యర్థి సుధాకర్ కు ఎందుకు ఓటేయాలని అంటున్నారని,పోలవరం ప్రాజెక్టు కోసం సిఎం జగన్,వైసీపీ నేతలు ఆలోచించారా అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ని అమ్మేస్తుంటే అడ్డుకున్నారా అని ప్రశ్నించారు.గంగ వరం పోర్ట్ ప్రభుత్వ వాటా అధానికి ఎందుకు అమ్మేశారని,అయినా ఈ ప్రాంత వైసీపీ పెద్దలు ఎందుకు మౌనంగా వున్నారని నిలదీశారు.మెట్రో రైల్ ప్రాజెక్టు సాధించడంలో సీఎం ఫెయిలయ్యారని,విశాఖలో ప్రభుత్వ ఆస్తుల ను 25 వేల కోట్లకు తాకట్టు పెట్టేసారని,ఉత్తరాంధ్రలో వేలాది ఎకరాలు కబ్జా చేసేసారని ఆరోపించారు.

## రహదారులపై నిర్మాణ వ్యర్థాలను వేస్తే చర్యలు తప్పవు

### కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి, తిరుపతి నగరంలోని రహదారూ పైన, రహదారుల ప్రక్కన భవన నిర్మాణ వ్యర్థాలను వేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి గెస్ట్ లైన్ ప్రక్కన వెలుతున్న అన్నమయ్య మార్గ్ లో కొంతమంది భవన వ్యర్థాలను గుట్టలుగా పోసి వుండడాన్ని శుక్రవారం పరిశీలిస్తూ మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్లానింగ్ సిబ్బంది ఇలాంటి వాటిపై తీవ్రంగా స్పందించి సంబంధిత వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిపై నిఘా పెట్టి తగు చర్యలు చేపట్టి చట్ట పరిధి మేరకు భారీ స్థాయిలో అపరాధ రుసుము విధించాలన్నారు. అవసరమున్న చోట ఫెన్సింగ్ వేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని, రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చేదారంలాంటివి వేస్తే తగు చర్యలు తీసుకుంటామనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వ్యర్థాలను రహదారులపై వేసే వాహనాల పోటోలను మునిసిపల్ సిబ్బందికి పంపించేలా చూడాలని ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ అంజలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఎస్.ఈ తిరుమాలిక మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ షణ్ముగం పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ లో పదనిసలు

విజయవాడ, మార్చి 10,విశాఖ వేదికగా జగన్ సర్కార్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రతిష్ఠాత్మకంగా అనే కంటే హడావుడిగా, ఆర్భాటంగా రెండు రోజుల పాటు నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు సాధించిందేమిటన్న దానిపై భిన్న వాదాలు, అభిప్రాయాలూ వ్యక్తమౌతున్నాయి. అవన్నీ పక్కన పెడితే అధికారంలో ఉన్న నాలుగేళ్లుగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి వీసమెత్తు ప్రయత్నం చేయని జగన్ సర్కార్.. తీరా ఎన్నికలకు సిద్ధమౌతున్న వేళ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సును ఇంత హడావుడిగా, ఆర్భాటంగా నిర్వహించడమే విడ్డూరం ఇలాంటి సదస్సుల్లో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలన్నీ తమ పెట్టుబడులను గ్రౌండ్ చేస్తాయన్న నమ్మకం లేదు. సదస్సు వేదికగా పారిశ్రామికవేత్తలు భారీగా పెట్టుబడులు ప్రకటించడం షరామామూలుగానే జరుగుతుంటుంది. అయితే ఆ తరువాత పెట్టుబడుల వచ్చాయా లేదా అన్నది ఎప్పటికో కానీ తెలియదు. ఇక జగన్ సర్కార్ తన అధికారం చివరి సంవత్సరంలో నిర్వహించిన ఈ సదస్సు ప్రధాన లక్ష్యం పెట్టుబడుల ఆకర్షణ కంటే రాజకీయంగా పట్టు, పలుకుబడి సంపాదించడానికి, రాష్ట్ర ప్రగతి కోసం ఎంతో చేస్తున్నామని జనాన్ని నమ్మించడానికేనన్న అభిప్రాయం రాజకీయవర్గాలలో వ్యక్తం అవుతోంది. ఇటీవలి కాలంలో జగన్ పట్ల, ఆయన సర్కార్ పట్ల ప్రజలలో ఇమేజ్ మసకబారిన నేపథ్యంలో దానిని పెంచుకోవడానికే గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు పేర ఓ కార్యక్రమం నిర్వహించారన్న భావనే సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇందుకు ఇన్ని లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయంటూ ఆర్భాటపు ప్రకటనలే తప్ప వాస్తవంగా కుదిరిన ఒప్పందాలేమిటి? ఆ ఒప్పందాలు కుదిరిన కంపెనీల జాబితా ఏమిటి? ఏయే రంగాలలో పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి అన్న వివరాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించకపోవడమే ఇందుకు కారణంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గుజరాత్, మహారాష్ట్రలలో ఆర్భాటంగా సమ్మిట్ లు నిర్వహించి అప్పట్లో ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలు తమ ఇమేజ్ ను పెంచుకున్నాయి. అదే దారిలో ఇప్పుడు ఏపీలో జగన్ సర్కార్ కూడా గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు నిర్వహించింది. 13 లక్షల కోట్ల రూపాయల మేరకు 342 అవగాహనఒప్పందాల మీద సంతకాలు జరిగాయని ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నామంటూ ఓ 74 కంపెనీల పేర్లు ప్రకటించింది. ఆ కంపెనీల చరిత్ర ఏమిటీ, వాటి సత్తా ఏమిటి అన్న విషయంలో సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అవి ప్రకటించిన పెట్టుబడులకు, వాటి వాస్తవ ఆర్థిక పరిస్థితికి పొంతన లేదన్నట్లుగానే ఇటు మీడియాలోనూ, అటు సోషల్ మీడియాలోనూ పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. ఇక ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో లేని కొన్ని కంపెనీలు, కొందరు పారిశ్రామిక వేత్తలూ కూడా విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు వేదికగా తాము ఇన్వెస్ట్ చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నామంటూ ప్రకటనలు చేస్తున్నాయి. మరి వాటి పేర్లు ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో ఎందుకు లేవన్నది ఇప్పటివరకూ అయితే సమాధానం దొరకని ప్రశ్నే.ఇక ఈ ఇన్వెస్టర్ల సదస్సు వెనుక పెద్ద భూ కుంభకోణానికి స్కెచ్ ఉందన్న ఆరోపణలూ వినవస్తున్నాయి. పెట్టుబడులు గ్రౌండ్ అవ్వడంతో సంబంధం లేకుండా కంపెనీలకు ఎకరాలకు ఎకరాలు కట్టబెట్టే కుట్ర దాగుందని పలువురు విశ్లేషణలు చేశారు. ఇక అన్నిటికీ మించి ఈ సదస్సులో హైలైట్ అయ్యిందేమిటంటే.. భోజనాల దగ్గర ఇన్వెస్టర్ల తోపులాట, సదస్సు కిట్ల కోసం జరిగిన తొక్కిసలాట. వేల, లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేయడానికి వచ్చిన పారిశ్రామిక వేత్తలైతే.. ఇలా తోపులాటలు, తొక్కిసలాటలూ జరిగేవా? వారంతా హుందాగా వ్యవహరించేవారు కదా అన్న అనుమానాలు విపక్షాలు వ్యక్తం చేస్తున్నాయి. అంతే కాకుండా ఇన్వెస్టర్ల సదస్సుకు పెట్టుబడులు పెడతామంటూ వచ్చిన వారిలో ఎక్కువ మంది ఐప్యాక్ సభ్యులేనంటూ కొన్ని ఫొటోలను కూడా విపక్షాలు మీడియాకు విడుదల చేశాయి. ఏమి ఏమైనా గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు పేర జగన్ సర్కార్ గారడీ చేసిందన్న అభిప్రాయమే గట్టిగా వ్యక్తమౌతోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్ల కలకలం

### చిత్రవిచిత్రంగా ఉందన్న తులసిరెడ్డి

### ఆధారాలతో అధికారులకు టిడిపి ఫిర్యాదు

అమరావతి,మార్చి10(ఆర్ఎన్ఎ): ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్ల కలకలం రేపుతోంది. ముఖ్యంగా పట్టభద్ర ఎన్నికల్లో దొంగ ఓట్లు భారీగా మోదయ్యాయని టిడిపి, కాంగ్రెస్, బిజెపిలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు రసకందాయంలో పడ్డాయి. ఉపాధ్యాయ, పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. రాజకీయంగా వేడి పుట్టిస్తున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తి కావడంతో 13న జరిగే పోలింగ్‌తో గెలిచేదెవరో తెలుస్తుంది. దాంతో.. పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి. ఆయా పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు.. గెలుపే లక్ష్యంగా ఎవరికివారు ఎత్తులు పైఎత్తులతో ముందుకు సాగుతున్నారు. ఇంతకు ముందు.. ఉద్యమ సంఘాలకు పరిమితమైన ఎన్నికల్లో.. ఇప్పుడు పార్టీలు కూడా అడుగుపెట్టడంతో ఓటర్లపై ఒత్తిళ్ళు, రకరకాల ప్రలోభాలకు తెరలేచింది. అందుకే.. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ క్రమంలో జగన్ పాలనలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఒకే వ్యక్తికి 11 మంది తండ్రులట!... ఒకే మహిళకు 18 మంది భర్తలట!.. కలిమాయనా? కాలమహిమా? లేదంటే ఇదంతా జగన్ మాయనా?' అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదు కోసం జరిగిన జగన్ మాయ ఇది అని పేర్కొన్నారు. దొంగ ఓట్లతో, నోట్ల కట్టలతో బరితెగించి, అప్రజాస్వామిక పద్ధతిలో గెలవాలని వైసీపీ ప్రయత్నించడం దురదుష్ట కరమని తులసిరెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ భారీగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని వెంటనే విచారణ జరిపి దొంగ ఓట్లు నరికట్టాలంటూ టిడిపి నాయకులుచిత్తూరు జిల్లా ఎన్నికల సహాయ అధికారి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఆధారాలతో కూడిన దొంగ ఓట్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దొరబాబు, రామానాయుడు, పులివర్తి నాని, సురేంద్ర కుమారులు మాట్లాడుతూ.. ఒక్క తిరుపతిలోనే 7వేలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని, అలాగే చిత్తూరు జిల్లాలో అనేక ప్రాంతాల్లో అధికార పార్టీ దొంగ ఓట్లను నమోదు చేసిందని ఫిర్యాదు చేశారు. చికెన్ షాప్ డోర్ నెంబర్లు 18 ఓట్లు, కాలీ ఎ÷-లాట్ డోర్ నెంబర్‌తో ఎనిమిది ఓట్లు ఇలా అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లు, సంతకాలు, అధికారుల స్టాంపులు కూడా తయారు చేయడం అధికార పార్టీ అక్రమాలకు నిదర్శనం అన్నారు. దొంగ ఓట్ల నమోదుపై కేంద్రా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న దొంగ ఓట్ల పై సమగ్ర విచారణ జరిపి అరికట్టాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరారు.

## మహిళ హత్యకేసులో ఇద్దరు అరెస్టు

రాయవరం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం చిన్న లోవ వద్దా మాచవరం నుండి పసలపూడి రోడ్డు లో గడ్డి వాము లో మహిళను కాల్చిన కేసును పోలీసులు ఛేదించారు. మృతురాలు కొవ్వురి సత్యవేణి హత్య గురించి రాయవరం పోలీస్ స్టేషన్ లో రామచంద్రాపురం డీఎస్పీ బాలచందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నిందితులు అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు నల్లిమిల్లి ఉమామహేశ్వర రెడ్డి, నల్లిమిల్లి వెంకట సత్యనారయణ రెడ్డి. గతంలో ఈ ఇద్దరు నిందితులు సత్యవేణి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలిసింది. అప్పుడు పెద్దలు సమక్షంలో వీరిని మందలించారు. అప్పుడే ఆమెను మానభంగం చేయాలి అని నిందితులు నిర్ణయించుకున్నారు. గతనెల 23 వ తేదిన సత్యవేణి ఆమె అమ్మగారింటికి వెళ్లి రావడం గమనించారు. అదే రోజు రాత్రి 10 గంటలకు మాచవరం వంతెన నుండి పసలపూడి వంతెన మధ్యలో చిన్నలోవ వద్ద సత్యవేణి కోసం మాటు వేసారు. ఆమెను గడ్డి వాము వెనుకకు బలవంతంగా తీసుకుని వెళ్ళి మానభంగం చేసి కరెంట్ వైరు తో గొంతు నొక్కి చంపివేసారు. తరువాత ఆమె వంటిపైనున్న బంగారు వస్తువులు దొంగలించారు. పై ఎవరికి అనుమానం రాకుండా గడ్డి వాము లో మృత దేహాన్ని తగలు పెట్టారు. నిందితులు పై 302,376ఆ,404,201, సెక్షన్ లు ప్రకారం కేస్ నమోదుచేసామని డీఎస్పీ వివరించారు. ఈ సమావేశంలోసిహెచ్ ఏసు కుమార్, సత్యనారాయణ, సీఐ శివ గణేష్, ఎస్సై ఎస్వీఎస్ఎన్ సురేష్, మహిళా పోలీసులు పాల్గొన్నారు

## పోర్లు దండాలు పెట్టిన అధికారం రాదు

తిరుమల, మార్చి10, (న్యూస్ పల్స్)తిరుమల శ్రీవారిని వైసీపీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఎంపీ మోపిదేవి వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో సంక్షేమ రథసారధిగా సీఎం జగన్ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ప్రతి పౌరుడు సుఖసంతోషాలతో ఉండాలని సీఎం కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు ఉనికిని కాపాడుకోడానికి పాకులాడుతున్నాయన్నారు. ఉనికిని చాటుకునేందుకే చంద్రబాబు తనయుడు లోకేశ్ పాదయాత్ర చేపట్టారని అన్నారు. లోకేశ్ ది పాదయాత్ర కాదు విహార యాత్ర అంటూ ఎద్దేవా చేశారు. సిద్ధాంతపరమైన యాత్ర లోకేశ్ చేయడం లేదన్నారు. గతంలో చంద్రబాబు పాదయాత్ర చేసినా ఏ ఒక్క సమస్య పరిస్కారం చేయలేకపోయాడని ఆరోపించారు. పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సీఎం జగన్ అమలు చేశారని ఎంపీ మోపిదేవి వెంకట రమణ స్పష్టం చేశారు. లక్షలాది మంది ప్రజలకు ఉద్యోగ అవకాశాలు సీఎం జగన్ కల్పించామన్నారు. హామీలు తుంగలో తొక్కిన ఘనత టీడీపీదని విమర్శించారు. టీడీపీ ఎన్ని పొర్లు దండాలు పెట్టినా, ఏం చేసిన 2024లో అధికారం చేపట్టబోయేది వైసీపీనే అని మోపిదేవి ధీమా వ్యక్తం చేశారు.

నోరు అదుపులో పెట్టుకో

"సీఎం జగన్ ఎంతో పారదర్శకంగా పాలిస్తున్నారు. టీడీపీ ఉనికిని చాటుకునేందుకు, పాదయాత్ర చేస్తే అధికారంలోకి వస్తామనే భ్రమతో లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారు. లోకేశ్ పాదయాత్ర ముసుగులో విహారయాత్ర చేస్తున్నారు. అది హైటెక్ యాత్ర. 2014 ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు, కానీ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదు. జగన్ అలాకాదు పాదయాత్రలో తాను చూసిన సమస్యలను వాటిని పరిష్కరించారు. నూటికి 98 శాతం హామీలు జగన్ అమలుచేశారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. చంద్రబాబు , లోకేశ్ మాత్రమే సంతోషంగా లేరు. లోకేశ్ ఎన్ని పొర్లుదండాలు పెట్టినా మళ్లీ అధికారంలోకిరారు. అధికారంలోకి రామనే ఫ్రస్టేషన్ లో లోకేశ్ సీఎం జగన్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. లోకేశ్ నోరు అదుపులో పెట్టుకో." – ఎంపీ మోపిదేవి వెంకట రమణ

## సిపిఎస్ రద్దు చేయాలని వామ పక్ష పార్టీలు డిమాండ్

విశాఖపట్నం ఉద్యోగ, ఉపాధ్యాయులపై వైసిపి ప్రభుత్వ వేధింపులు ఆపాలని, సిపిఎ స్ రద్దు చేయాలని వామ పక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఓపిఎస్ అమలు చేయాలని, ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ.. సిపిఎం, సిపిఐ విశాఖజిల్లా కమిటీల ఆధ్వర్యంలో విశాఖలోని జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం, సీపీఐ నాయకులు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వస్తే మాట తప్పను... మడమ తిప్పను అని చెప్పి ఇప్పుడు ఉద్యోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీఎం మాట తప్పిన కారణంగా ఉద్యోగులు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ముఖ్యమంత్రి మాట మీద నిలబడే వ్యక్తి అయితే ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు చేసింది ఏమీ లేదదు

### -మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి

విశాఖపట్నంవైసిపి ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు చేసింది ఏమీ లేదనీ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి లీగల్ టీం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే మైనారిటీలకు పథకాలు అమలు జరిగాయనీ ఆరోపించారు. విశాఖలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. వైజాగ్ రాజధాని అని చెప్పి, విశాఖలో ఉన్నటువంటి 3వేల ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూములను కొట్టేయాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. మైనారిటి హక్కుల పరిరక్షణ సమితిగా మైనారిటీ హక్కుల పై పోరాడుతామని స్పష్టం చేశారు. ముస్లిం లకు ప్రభుత్వం చేసిన దాని పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బ్యాలెట్ పేపర్ లో అంకెలు మాత్రమే ప్రాధాన్యతగా పెన్ తో వ్రాయాలి

### దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నిస్తే చర్యలు వుంటాయి

### ఓటరు స్లిప్ తో పాటు తప్పనిసరి ఐడి వుండాలి

### ఏజెంట్లు పోలింగ్ రోజు ఉదయం 7 గంటల కల్లా పాస్ పొందాలి

### : జిల్లా కలెక్టర్

తిరుపతి, ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలకు పోలింగ్ ప్రక్రియ మరోసారి ఇవ్వడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు రాజకీయ పార్టీల తో జిల్లా కలెక్టర్ సమావేశమై పోలింగ్ ప్రక్రియ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ , బ్యాలెట్ బాక్సులు సిద్ధంచేసి ఈ నెల 12 న జిల్లాలో నాలుగు డివిజన్ కేంద్రాలలో డిస్ట్రిభ్యూషణ్ కేంద్రాలు తిరుపతి -శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి - స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల సూళ్లూరుపేట ? ప్రభుత్వ జూనియర్ కళాశాల, గూడూరు - జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని, 13 న పోలింగ్ అనంతరం పై కేంద్రాల వద్ద రిసెప్షన్ సెంటర్ ఏర్పాటుచేసి బ్యాలెట్ బాక్సు లను బద్రపరచి, ఆపై చిత్తూరు స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు జరుగురుతుందని, ఈ సమయంలో తప్పనిసరి ఏజెంట్లను సూచించాలని అన్నారు. ఒకే ఇంటి నెంబర్ తో పలు ఓటర్లు వున్నాయని జాబితాలో రావడం జరిగింది, పూర్తి స్థాయిలో పరిశీలన చేసాం, అందులో వున్న వారు నమోదు చేసుకున్న అడ్రసు సాఫ్ట్ వేర్ వల్ల పొరపాటు జరిగింది, కానీ ఓటర్లు అందరు ఇతర అడ్రసులో వున్నారు, వారికి దరఖాస్తు ప్రకారం అందులో వున్న అడ్రసు మేరకు పరిశీలించి ఓటరు స్లిప్స్ పంపిణీ చేసాము అన్నారు. ఏజెంట్లు పోలింగ్ రోజు ఉదయం 7 గంటల కల్లా పి.ఓ. వద్ద ఆతరైజేషణ్ లెటర్ ఇచ్చి పాస్ పొందాల్సి వుంటుందని అన్నారు.

# వైయస్సార్ సి పి అభ్యర్థులను గెలిపించండి

## వారికి భారీ మెజార్టీ ఇవ్వండి

## వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా

బద్వేలు ఈనెల 13వ తేదీ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ సిపి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు శుక్రవారం వారు బద్వేల్ లో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డి భారీ మెజార్టీ ఇవ్వాలని వారు కోరారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు వైయస్సార్ సి పి అభ్యర్థులను గెలిపించుకుంటే భవిష్యత్తులో వారు ఎంతో ఉపయోగపడతారని వారు అన్నారు వైయస్సార్ సిపి పట్టపద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఈ సందర్భంగా వారు కోరారు పార్టీ విజయానికి పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఈ సందర్భంగా వారు కోరారు 100% ఓటర్లు ఓటింగ్లో పాల్గొనేలా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు పోలైన ఓట్లలో 85%వైయస్సార్ సిపి అభ్యర్థులకు ఓట్లు పడేలా నాయకులు పనిచేయాలని వారు కోరారు విజయానికి శక్తి మేరకు నాయకులు కార్యకర్తలు పనిచేస్తే అనుకున్న ఫలితం ఉంటుందని వారు అన్నారు ఈనెల 13 తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగుతుందన్నారు వైఎస్ఆర్సిపి తరపున పోటీ చేస్తున్న ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులు మేధావులని వారు పేర్కొన్నారు రాయలసీమ పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి హైకోర్టు న్యాయవాదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంబి రామచంద్రారెడ్డి కడప సాయిబాబా విద్యాసంస్థల కరస్పాండెంట్ అని వారు తెలిపారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఇరువురు అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని వారు పేర్కొన్నారు సమావేశంలో బద్వేలు మున్సిపల్ చైర్మన్ వి రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ పార్టీ నాయకులు కుప్పాల శ్రీరాములు సింగ సాని శివయ్య గోపవరం మండలంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

### ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని గెలిపించండి

### గోనెగండ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు

గోనెగండ్ల గోనెగండ్ల మండలంలో గోనెగండ్ల హెడ్ క్వార్టర్ లో మెయిన్ బజారు,కిందిగేరి,నగిరి వీధి,చాకలి వీధి,కురువగేరి, బగిలి వీధి,దొనబండ వీధి నందు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని (1) ప్రధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా గోనెగండ్ల మండలం క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇంచార్జిలు బూత్ ఇంచార్జిలు గ్రామ నాయకులు వారు ప్రచారం చేస్తూ ప్రతి ఓటర్ ను కోరడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశందేశం పార్టీ నాయకులు,కార్యకర్త, పట్టభద్రులు లు తదితరులు పాల్గొన్నారు..

# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డిని గెలిపించండి

## వైసిపి నాయకులు గురునాథ్ రెడ్డి

కౌతాలము వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపురం వైసీపీ యువ నాయకులు గురునాథ్ రెడ్డి బాపురం వీర్లదిన్నె ,దొమ్మలదిన్నె, గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాట్లాడుతూ విద్యరంగ అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి అమ్మబడి,విద్యాదీవెన,వసతి,దీవెన వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రైతులు కూడా తమ పిల్లలు చదువులకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి పిల్లల బాధ్యత తీసుకున్నారని సంతోషంగా తల్లితండ్రులు వారి పొలాల్లో పనులు చేసుకుంటున్నారని,కావున పట్టభద్రులు, ఉపాధ్యాయులు సీఎం చేస్తున్న మంచి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేటాయించిన వెన్నపూస రవీంద్రరెడ్డికి తమ ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గురునాథ్ రెడ్డి, కొరారు. ఈ ప్రచారంలో జయపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి...

## ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రా రెడ్డి, రామచంద్ర రెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలియజేశారు.ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండల పరిధిలోని జొన్నగిరి,తుగ్గలి మరియు రాతన గ్రామాలలో పర్యటించారు.ముందుగా జొన్నగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,సచివాలయం నందు వైసిపి బలపరిచిన ఎమ్మెల్సీలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని తెలియజేశారు. అనంతరం మండల కేంద్రమైన తుగ్గలిలోని స్త్రీ సంక్షేమ శాఖ భవనం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అనసూయ విద్యాసంస్థల యందు,రాతన ఆశ్రమ పాఠశాల యందు పర్యటించి వైసిపి బలపరిచిన ఎమ్మెల్సీలైన వెన్నపూస రవీంద్రారెడ్డి మరియు రామచంద్రారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీలో ఎర్ర నాగప్ప,మల్లికార్జున రెడ్డి లు, మండల కన్వీనర్ జిట్టా నాగేష్,మండల సచివాలయ కన్వీనర్ హనుమంతు,ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,అట్ల గోపాల్ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ రఘు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి....

## ఎంపీడీవో మహబూబ్ బాషా

## సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ ఎల్లి భాయ్ మృతికి సంతాపం తెలియజేసిన అధికారులు మరియు ప్రజాప్రతినిధులు

తుగ్గలి మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం రోజున ఎంపీపీ అనుమరాజు ఆదెమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా ముందుగా మండల పరిధిలోని ఎల్లమ్మ గుట్ట తాండ గ్రామ సర్పంచ్ ఎల్లి బాయి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో సమావేశంలోని సభ్యులు ఆమె మృతి పట్ల మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం ప్రారంభమైన సమావేశంలో భాగంగా అధికారులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా నిర్వహించిన విధుల గురించి సభాముఖంగా వివరించారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం మరియు వివిధ రకాల హెల్త్ సర్వేలను నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.మార్చి 14న నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయునట్లు ఆయన తెలియజేశారు.875 మంది గర్భిణీలకు చికిత్స అందజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం ఎలక్ట్రికల్ ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీకి 8 కాలనీలకు విద్యుత్ సరఫరాను పూర్తి చేసామని ఆయన తెలియజేశారు. మండల పరిధిలోని రోళ్ళపాడు తాండ,సూర్య తండ,రాంపల్లి గ్రామాలలో విద్యుత్ సమస్యల గురించి అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువెళ్లగా త్వరలో పరిష్కరిస్తామని ఏఈ తెలియజేశారు. అనంతరం మండల వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప మాట్లాడుతూ జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ సంస్థ తీసుకున్న 1500 ఎకరాలలో ఎంత ప్రభుత్వ భూమి మరియు రైతుల భూమి ఉందో తెలియజేయాలని తహసిల్దార్ కు తెలియజేశారు.ఆ సంస్థకు ఆదాయం మీద ధ్యాస తప్ప చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి కొరకు ఎటువంటి పనులు చేయలేదని ఆయన తెలియజేశారు.చుట్టుపక్కల రైతుల సమస్యలను పరిష్కరించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన తర్వాతే మైనింగ్ పనులను ప్రారంభించాలని వైస్ ఎంపీపీ తెలియజేశారు.ఆర్డిటి సంస్థ కట్టించిన ఇళ్లకు ఇలా పట్టాలను ఇవ్వాలని ఆయన తహసిల్దార్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రవి మాట్లాడుతూ రిజిస్టర్ అయిన భూములలో గల స్థలాలకు పొజిషన్ పట్టా ఇవ్వడం కుదరదని ఆయన తెలియజేశారు.చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు చేపట్ట రాదని ఆయన తెలియజేశారు.అనంతరం చివరిగా ఎంపీడీవో మహబూబ్ బాషా మాట్లాడుతూ మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో ఎలాంటి నీటి సమస్యలు లేకుండా పంచాయతీ కార్యదర్శులు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీలు ఎర్ర నాగప్ప,మల్లికార్జున రెడ్డి, తహసిల్దార్ రవి, వైద్యాధికారులు ప్రవీణ్,సరిత, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ఏపిఎం రాధాకృష్ణ, ఏపీవో రామకృష్ణ,ఈవోఆర్డి వీర్రాజు, ఏవో పవన్ కుమార్,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ విజయకుమార్,మండల పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీలు మరియు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేయించండి

## ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డిని కోరిన విశ్రాంత ఉద్యోగులు

బద్వేలు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి నీ బద్వేలు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు ఈ మేరకు బద్వేల్ లో శుక్రవారం ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంగం అధ్యక్షుడు డాక్టర్, మీనాక్షి రెడ్డి కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ప్రతినెల ఒకటవ తేదీ పెన్షన్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు అలాగే విశ్రాంతి ఉద్యోగులకు బకాయి పడ్డ రెండు డి ఏ లను విడుదల చేయి చాలా చూడాలన్నారు కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోశాధికారి గంగన్న అసోసియేట్ అధ్యక్షుడు గంజికుంట పుల్లయ్య గౌరవ సలహాదారుడు పుల్లంరాజు ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య ఉపాధ్యక్షుడు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

# పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## సిఐటియు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ

ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం సిఐటియు నాయకులు రాముడు, అంబేద్కర్ ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు పట్టభద్రులతో మరియు టీచర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని మరియు నిరుద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రూప్స్ మరియు డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మార్చి 13న జరుగుతున్న పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ బలపరుస్తున్న పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పోతల నాగరాజు గారిని మరియు టీచర్స్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలియజేశారు.అలాగే ఎమ్మి గనూరులో ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలలో పనిచేస్తున్న అనేకమంది పట్టభద్రులకు టీచర్లకు ఓటర్ స్లిప్పులు ఇంతవరకు ఇవ్వలేదని కాబట్టి తక్షణమే సచివాలయం సిబ్బంది వారు పట్టభద్రులకు ఓటర్ స్లిప్పులు మంజూరు చేయాలని తెలియజేశారు.. సెమీఫైనల్గా భావిస్తున్నటువంటి ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికలలో వామపక్షాలు బలపరుస్తున్న ఈ యొక్క అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రవి పాల్గొన్నారు..

### భ్రమరాంబ అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ


శ్రీశైలం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజు ముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం. ఏప్రిల్ 11న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, (మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి కుంభోత్సవం రోజున స్త్రీ. వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.

# డైరెక్టర్ గా సక్సెస్ అయిన తొలి కమెడియన్ వేణు!

నటుడిగా రాణించి డైరెక్టర్ గా సక్సెస్ అవ్వడం అన్నది టాలీవుడ్ చాలా రేర్. అలాంటి ప్రయత్నాలు కొంత మంది కమెడియన్స్ చేసారు గానీ ఫలించలేదు. ధర్మవరపు సుబ్రమణ్యం...ఎమ్మెస్ నారాయణ..వెన్నెల కిషోర్ లాంటి నటులుగా సక్సెస్ అయ్యారు. అటుపై దర్శకులుగాను అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ధర్మవరపు 'తోకలేని పిట్ట'..'ఆనందో' లాంటి సినిమాల్ని తెరకెక్కించారు గానీ పెద్దగా ఆడలేదు.ఇక ఎమ్మెస్ నారాయణ 'కొడుకు'..'భజంత్రీలు' లాంటి చిత్రాలు తెరకెక్కించారు కానీ ప్రేక్షకుల్ని మెప్పించలేదు. అలాగే కిషోర్ 'వెన్నెల ఒకటిన్నర' సినిమాతోనే దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత కామెడీ బ్రహ్మ బ్రహ్మానందంతో 'జప్ఫా' చిత్రాన్ని తెరకెక్కించారు. కానీ ఆశించిన ఫలితాలివ్వలేదు. ఇక ఎల్ బీ శ్రీరాం..తనికెళ్ల భరణి లాంటి వారు రచయితలగా సత్తా చాటారు. దర్శకులుగానూ ప్రయత్నాలు చేసారు కానీ...సినిమాలైతే చేయలేదు.ఆరకంగా వీళ్లంతా నటులుగా వెండి తెరను ఏలినా..దర్శకులుగా మాత్రం సక్సెస్ కాలేదు. దీంతో టాలీవుడ్ కమెడియన్లు డైరెక్టర్లగా కష్టమనే ముద్ర బలంగా ఆనాడే పడిపోయింది. అయితే ఆట్యాగ్ ని కమెడియన్ల నుంచి వేణు తొలగించాడు అని చెప్పొచ్చు. కమెడియన్ గా..నటుడిగా ఎన్నో సినిమాలు చేసిన వేణు ఇటీవల 'బలగం' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన సంగతి తెలిసిందే.తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన సినిమాకి విమర్శకుల ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మించడంతో మరింతగా ప్రేక్షకులకు రీచ్ అయింది. ఇప్పుడు వేణు పై కమెడియన్ అనే ముద్ర తొలగిపోయి దర్శకుడు అనే ట్యాగ్ ని సొంతం చేసుకుంటున్నాడు. మేకింగ్ పరంగా వేణు తొలి సినిమాతోనే సక్సెస్ ఫుల్ మేకర్ గా నిరూపించుకున్నాడు. వేణులో మంచి క్రియేటర్ కూడా ఉన్నాడని ప్రూవ్ చేసుకున్నాడు.ఇప్పుడీ యంగ్ మేకర్ కి అవకాశాలు క్యూ కట్టడం ఖాయం. నిజానికి ఈసినిమా రిలీజ్ సమయంలో పెద్దగా బజ్ లేదు. దిల్ రాజు నిర్మాణంలో వస్తుందనే ప్రచారం తప్ప! కొత్తగా చెప్పుకోవడానికి ఏం కనిపించలేదు. కానీ అందరి అంచనాల్ని తల్లకిందులు చేస్తూ దిల్ రాజు నమ్మకాన్ని నిలబెట్టడంలో వేణు వంద శాతం సక్సెస్ అయ్యాడు. సాధారణ ప్రేక్షకుడు సినిమాకి ఎంతగానో కనెక్ట్ అవుతున్నాడు. ఈ నేపథ్?యంలో రాజుగారు సొంత బ్యానర్లో మారో ఛాన్స్ ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.




# దాస్ కా ధమ్కీ.. ప్రపంచ వ్యాప్తంగా ఆరోజే విడుదల!




డైనమిక్ హీరో విశ్వక్ సేన్ తొలి పాన్ ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ గురించి ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈయన సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. అయితే ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడీ కుర్రహీరో. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన నివేదా పేతురాజ్ కనిపించబోతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓ లేటెస్ట్ అప్ డేట్ ను చిత్ర బృందం ప్రకటించింది.ధమ్కీ చిత్రం విడుదలకు సిద్ధం అవుతోంది. మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కాబోతుంది. తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో ఒకేరోజు విడుదల చేస్తున్నారు. క్లాస్ తో పాటు మాస్ అవతారాన్ని చూపించేందుకు విశ్వక్ తెగ ఆతృతగా వేచి చూస్తున్నాడు. అత్యంత భారీ బడ్జెట్తో రూపొందిన ఈ చిత్రానికి ప్రొడ్యూసర్ డైరెక్టర్ హీరో అన్నీ విశ్వక్ సేన్ యే.వన్మయే క్రియేషన్స్ మరియు విశ్వక్ సేన్ సినిమాస్ నిర్మించిన ఈ బహుభాషా చిత్రంలో రావు రమేష్ రోహిణి మొల్లేటి అజయ్ తదితరులు ప్రముఖ పాత్రల్లో కనిపించబోతున్నారు. లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి స్వరకర్త. గతేడాది నవంబర్ లో ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను గ్రాండ్ గా రిలీజ్ చేశారు.ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన మూడు పాటలను కూడా చిత్రబృందం విడుదలే చేసింది. ఈ మూడు పాటలూ చార్ట్ బస్టర్స్ అయ్యాయి. లియోన్ జేమ్స్ సంగీతం అందించగా.. రామ్ మిరియాల మావా బ్రో పాటను అందించారు.ఫలక్ నుమా దాస్ సినిమాతో మంచి హిట్ అందుకొని మాస్ కా దాస్ గా పేరు తెచ్చుకున్న విశ్వక్ సేన్... ఈ మధ్య కేవలం మాస్ చిత్రాలే కాకుండా థ్రిల్లర్ లవ్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమాలు కూడా చేస్తున్నాడు.తాజాగా ఆయన మరోసారి ధమ్కీ సినిమాతో మాంచి యాక్షన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఏ రేంజ్ లో అలరిస్తుందో తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే.

# 600 కోట్ల క్లబ్ లో చేరే సత్తా ఎవరికుంది?

ఒకప్పుడు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ లో 100 కోట్ల కలెక్షన్ అంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు బాహుబలి 2 కే జి ఎఫ్ చాప్టర్ 2 ఆర్ఆర్ఆర్ పఠాన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ చేరిపోయాయి. ఇక నెట్ పరంగా కూడా ఈ సినిమాలు 500 కోట్లకు పైగా కలెక్ట్ చేయడం విశేషం. ఇప్పటివరకు ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై 500 కోట్లకు పైగా షేర్ కలెక్ట్ చేసిన సినిమాలు చూసుకుంటే దంగల్ బాహుబలి2 కేజిఎఫ్ చాప్టర్ 2 ఆర్ఆర్ఆర్ సినిమాలు ఉన్నాయి.ఇదిలా ఉంటే ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై మొదటి 100 కోట్ల షేర్ రాబట్టిన చిత్రంగా అమీర్ ఖాన్ గజిని నిలిచింది. ఇక 200 కోట్ల షేర్ త్రీ డేట్స్ సినిమాతో అమీర్ ఖాన్ సొంతం చేసుకున్నారు. అలాగే దంగల్ సినిమాతో 300 కోట్ల షేర్ ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై అమీర్ ఖాన్ రాబట్టారు. తర్వాత ఈ జాబితాలో రాజమౌళి ప్రభాస్ 400 500 కోట్ల షేర్ రికార్డులను క్రియేట్ చేశారు. ఇప్పుడు స్టార్ హీరోలు అందరూ కూడా 500 కోట్ల షేర్ కలెక్ట్ చేయడం కష్టంగా భావించడం లేదు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై నెక్స్ట్ టార్గెట్ 600 కోట్ల షేర్. మరి దీనిని అందుకునే అవకాశం ఎవరికి ఉందా అని అంచనా వేస్తే వరుస క్రమంలో ముందుగా ప్రభాస్ కనిపిస్తున్నారు.ప్రభాస్ ఈ ఏడాది ఆది పురుష్ సలార్ సినిమాలతో రాబోతున్నారు. వీటిలో సలార్ మూవీకి భారీ ఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. ఇప్పటికి కేజిఎఫ్ చాప్టర్ ప్రశాంత్ నీల్ బాహుబలి 2 తో ప్రభాస్ ఇప్పటికే 500 కోట్ల క్లబ్ లో చేరిపోయారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక పుష్ప మూవీతో అల్లు అర్జున్ 300 కోట్లు కలెక్షన్ సొంతం చేసుకున్నాడు. హిందీలో ఈ మూవీ 100 కోట్లు కలెక్ట్ చేసింది.ఇదిలా ఉంటే ఇప్పుడు వీరిద్దరికీ 600 కోట్ల షేర్ కలెక్ట్ చేసే సత్తా ఉంది. ఇక షారుఖ్ ఖాన్ కూడా జవాన్ డుంకీ సినిమాలతో 600 కోట్ల షేర్ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది.




# చరిత్ర సృష్టించిన అశ్విన్.. తొలి భారత బౌలర్గా! దరిదాపుల్లో ఎవరూ లేరు

అహ్మదాబాద్ వేదికగా టీమిండియాతో జరుగుతున్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా దుమ్మురేపింది. తమ మొదటి ఇన్నింగ్స్లో ఆసీస్ 480 పరుగులకు ఆలౌటైంది.ఆసీస్ బ్యాటర్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(180), కామెరాన్ గ్రీన్(114) అద్భుతమైన సెంచరీలతో చెలరేగారు. వారితో పాటు టెయిలాండర్ టాడ్ మర్ఫీ(41) పరుగులతో ఆకట్టుకున్నాడు.ఇక భారత బౌలర్లలో వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మరో సారి తన మాయాజాలాన్ని ప్రదర్శించాడు. తొలి ఇన్నింగ్స్లో 6 వికెట్లతో అశ్విన్ సత్తాచాటాడు. కాగా అతడిపాటు షమీ రెండు వికెట్లు, అక్షర్, జడేజా తలా వికెట్ సాధించారు.కుంబ్లే రికార్డు బ్రేక్ చేసిన అశ్విన్ఇక 6 వికెట్లతో చెలరేగిన అశ్విన్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. స్వదేశంలో టెస్టు క్రికెట్లో అత్యధిక ఐదు వికెట్ల హాల్స్ సాధించిన బౌలర్గా అశూ నిలిచాడు. ఇప్పటి వరకు ఈ రికార్డు భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేరిట ఉండేది.భారత్ గడ్డపై టెస్టుల్లో కుంబ్లే 25 సార్లు ఐదు వికెట్లు ఘనత సాధించాడు. ఇక తాజా మ్యాచ్లో 26వ ఐదు వికెట్ హాల్ నమోదు చేసిన అశ్విన్.. కుంబ్లేను అధిగమించాడు. కాగా అశ్విన్ దారిదాపుల్లో కూడా ఏ భారత బౌలర్ లేదు. ఇక ఓవరాల్గా అశ్విన్ ఇది అశ్విన్కు 32వ ఐదు వికెట్ల ఘనత కావడం విశేషం. అదే విధంగా మరో అరుదైన రికార్డును కూడా అశ్విన్ తన ఖాతాలో వేసుకున్నాడు.టెస్టు క్రికెట్లో ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్గా అశ్విన్(113) రికార్డులకెక్కాడు. ఈ క్రమంలో అనిల్ కుంబ్లే(111) రికార్డును అశ్విన్ బ్రేక్ చేశాడు. వీరిద్దరూ మినహా మరే భారత బౌలర్ ఈ జట్టుపై 100 వికెట్లకు మించి తీయలేదు. మరోవైపు బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్(113) రికార్డును అశ్విన్ సమం చేశాడు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190